క్లుప్తంగా

భాగ్యలక్ష్మి, అనసూయాదేవిలకు అభినందన



సర్టిఫికెట్లు అందుకుంటున్న భాగ్యలక్ష్మి, అనసూయాదేవి

మల్కాపురం: జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవిలను ఆదివారం జాతీయ సేవా పథకం కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హరినాథ్, కృష్ణా కళాశాల సీనియర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.ఉమామహేశ్వరరావు అభినందించారు.యువజన హక్కులు–న్యాయ సహాయం అనే అంశాలపై ఎన్‌ఎస్‌ఎస్, రాజీవ్‌గాంధీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ యూత్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాల్లో మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలకు చెందిన సీనియర్ అధ్యాపకులు ఇ.పి.ఎస్.బాగ్యలక్ష్మి,వై.అనసూయాదేవి ప్రతిభ చూపారు. అందుకు నిర్వాహకులు వారిని అభినందించి,సర్టిఫికెట్లు అందించి అభినందించారు.

కంప్యూటర్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

కంచరపాలెం: కంచరపాలెం అశోక్‌నగర్‌లోని బౌద్ధాలయంలో ఆంధ్రా బౌద్ధ సమాజం కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, యువతకు కంప్యూటర్ కోర్సుల్లో 45 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్న సమాజం ప్రధాన కార్యదర్శి కె.రాజుగణేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులకు అధిక ప్రాధన్యం ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల వారు ముందుగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు 96760 30455 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



రక్తదానంలో పాల్గొన్న ఉద్యోగులతో సంఘ సభ్యులు

గోపాలపట్నం: డాక్ యార్డు ఉద్యోగులు రక్తదానం చేయడం అభినందనీయమని కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అన్నారు. జీవీఎంసీ 90వ వార్డు కాకాని నగర్‌లోని కాపు, తెలగ, బలిజ అసోసియేషన్ కళాక్షేత్రం తొలి వార్షి కోత్సవం పురస్కరించుకుని ఆదివారం రక్తదాన శిరం నిర్వహించారు. డాక్ యార్డు ఉద్యోగులు 65 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం దానం చేసిన రక్తం మరొకరి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. అసోసియేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మత్తుల చింజీవి, కార్యదర్శి విజినగిరి భాస్కరరావు గడిచిన ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాలను సభ్యులకు వెల్లడించారు. రక్తదాన శిబిరాన్ని ఆంధ్రా మెడికల్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ సుధాకర్, అపోలో వైద్యులు రాజేష్, శ్రీకాంత్ పర్యవేక్షించారు.

ఇస్కాన్‌లో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

కొమ్మాది: సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో ఆదివారం వారాంతపు పూజల్లో భాగంగా హరే కృష్ణ, హరేరామ నామస్మరణతో ప్రత్యేక పూజలు చేశారు. రాధాకృష్ణులు, సుభద్ర, బలభద్ర, జగన్నాథుడు, సీతారాములు, ఆంజనేయ, నరసింహస్వామి విగ్రహాలను వివిధ వర్ణాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి లీలలు, మహిమలు వర్ణిస్తూ భక్తులు భజనలు, గీతాలాపన చేశారు.

ప్రగతిబాట

- అభివృద్ధికి అద్దం పడుతున్న రహదారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

సింథియా: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రోడ్లు అద్దంలా మెరుస్తున్నాయి. టీడీపీ హయాంలో ఎక్కడ చూసినా పిక్క తేలిన, గుంతలు పడిన రహదారులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అలాంటిది ప్రస్తుత ప్రభుత్వం అంతర్గత రోడ్లను కూడా అభివృద్ధి చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతరాయం లేకుండా హాయిగా ప్రయాణం సాగిస్తున్నామని ప్రజలు చెబుతున్నారు.

ఇదీ పరిస్థితి : జీవీఎంసీ 40, 62, 63వ వార్డుల్లో రోడ్లు అధ్వానంగా ఉండేవి. ప్రజలు ఎన్నిమార్లు నాటి టీడీపీ ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. స్థానిక ప్రజలు తమ ప్రాంతాల సమస్యలను వైఎస్సార్‌సీపీ నాయకుల ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ప్రభుత్వ అధికారులు నూతన రోడ్లకు ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలను త్వరితగతిన నిర్మించారు.

ప్రాంతాల వారీగా రోడ్ల నిర్మాణం ఇలా..

- జీవీఎంసీ 62వ వార్డు త్రినాథపురం ఆంజనేయస్వామి గుడి నుంచి దుర్గానగర్ మైదానం వరకు రూ.26 లక్షలతో 300 మీటర్ల మేర నూతన రోడ్డు నిర్మించారు.
- గుడివాడ అప్పన్నకాలనీ నుంచి సులభ్‌కాంప్లెక్స్ వరకు రూ.4 లక్షలతో 80 మీటర్ల మేర రోడ్డు వేశారు.
- జీవీఎంసీ 63వ వార్డు పరిధి క్రాంతినగర్ యూపీహెచ్‌సీ వద్ద సుమారు రూ.16 లక్షలతో విశాలమైన రోడ్డు నిర్మించారు,
- జీవీఎంసీ 40 వార్డు ఏకేసీకాలనీలో సుమారు రూ.10 లక్షలతో 150 మీటర్ల రోడ్డు వేశారు.



62వ త్రినాథపురంలో నూతనంగా నిర్మించిన రోడ్డు



గుడివాడ అప్పన్నకాలనీ నుంచి దుర్గానగర్ వరకు నిర్మించిన రోడ్డు



నాడు: క్రాంతినగర్ యూపీహెచ్‌సీ వద్ద రోడ్డు దుస్థితి



నేడు: క్రాంతినగర్ యూపీహెచ్‌సీ వద్ద నిర్మించిన నూతన రోడ్డు

రోడ్ల సమస్య తీరింది



మా వార్డులో రోడ్ల సమస్య తీరింది. గతంలో శిథిలమైన రోడ్లపై ప్రయాణించాలంటేనే భయమేసేది. రాత్రి వేళలో ప్రయాణం చేయలేక వాయిదా వేసుకునే వాళ్లం. వర్షం పడితే గుంతలో నీరు నిల్వ ఉండిపోయి పరిస్థితి మరీ దారుణంగా ఉండేది. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.

– పండు, 40వ వార్డు

సాఫీగా ప్రయాణిస్తున్నాం



గతంలో రోడ్డు బాగోలేక తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. నగరానికి వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక, రోడ్డు బాగోలేక నానా యాతన పడేవాళ్లం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి రోడ్ల నిర్మాణం పూర్తి చేయడంతో ప్రయాణం సాఫీగా సాగుతోంది.

– నూరాద పెంటారావు, 63వ వార్డు

కష్టాలకు చెల్లు



మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం రికార్డు స్థాయిలో రోడ్లను పూర్తి చేసింది. గతంలో రోడ్లపై ప్రయాణించాలంటేనే ఇబ్బంది పడేవాళ్లం. ప్రస్తుతం గుంతలు పూడ్చడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన నూతనంగా రోడ్లు నిర్మించడంతో అనుకున్న సమయానికే గమ్యం చేరుకుంటున్నాం.

– చిన్నారి, 62వ వార్డు

ప్రజల ఆశీర్వాదంతో విజయం మాదే



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఆడారి ఆనంద్‌కుమార్, పి.వి.సురేష్, అంగ రామ్‌ప్రసాద్

- జగన్ ప్రభంజనాన్ని తట్టుకునే సత్తా 'కూటమి'కి లేదు
- వైఎస్సార్‌సీపీ 'పశ్చిమ' ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం: జగన్ అనే ప్రభంజనాన్ని తట్టుకునే సత్తా, శక్తి కూటమి పార్టీలకు లేదని, ఒంటరిగా ఎదుర్కోలేక టీడీపీ–జనసేన–బీజేపీలు జతకట్టాయని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఎద్దేవా చేశారు. 60వ వార్డు జవహర్‌నగర్‌లో మండల క్లస్టర్–2 అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అనే వంచన గల నాయకుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఎంత నష్టం జరుగుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎత్తి చూపే సత్తా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు ఉందా అని ప్రశ్నించారు. నిజాయితీతో, ఒక రూపాయి అవినీతి జరగకుండా చక్కటి పాలన జగనన్న అందిస్తున్నారని వివరించారు. ప్రజలంతా సీఎం జగన్ వెంటే ఉన్నారని, వారి ఆశీర్వాదంతో రానున్న ఎన్నికల్లో విజయం తమదేనని ఆడారి ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేటర్ పి.వి.సురేష్, పశ్చిమ ఎన్నికల పరిశీలకులు పీలా ఉమారాణిలు మాట్లాడుతూ కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే గణబాబు వంటి నాయకుడు మనకు వద్దని, ఆడారి ఆనంద్‌కుమార్ ఎమ్మెల్యే అయితే ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ, జనసేనల కార్యకర్తలు

జీవీఎంసీ 60 వార్డుకు చెందిన టీడీపీ, జనసేన పార్టీల కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఆడారి ఆనంద్‌కుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు, పార్టీ వార్డు అధ్యక్షుడు ఆడారి హరీష్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, పార్టీ ఎస్సీ సెల్ ప్రతినిధి పూండి మల్లేశ్వరరావు, ఉద్దా భాస్కర్‌రావు, తోనంగి వెంకటరమణి, సత్తిబాబు, భూపతి నాయుడు, ఆనంద్, కనక, వాడరాజు, కంబాల భాగ్యలక్ష్మి, దిమ్మిడి శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను అమ్మే హక్కు కేంద్రానికి లేదు

కూర్మన్నపాలెం: ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న వారి సంఖ్య నానాటికీ పెరిగిందని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 1151వ రోజుకు చేరుకున్నాయి. పలువురు కార్మికులు, ఉక్కు నిర్వాసితులు, సీఐటీయూ కార్మికులు దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రభుత్వరంగంలోనే కొనసాగుతుందని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టమైన హామీ ఇవ్వాలని అన్నారు. దేశ సంపదను సృష్టించలేని కేంద్ర ప్రభుత్వానికి అమ్మే హక్కు మాత్రం ఎవరిచ్చారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుని, స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసే ఆలోచనను విరమించుకోవాలన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల విస్తృత ప్రచారం



59వ వార్డులో ప్రచారం చేస్తున్న రేవళ్ల సత్య నారాయణ, శ్రేణులు



మల్కాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సుధ తదితరులు



బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు

ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి

మల్కాపురం: వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 59వ వార్డు గణపతినగర్ కొండవాలు ప్రాంతంలో పార్టీ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకుని, సమస్యలకు సత్వర పరిష్కారం చూపే ఆడారి ఆనంద్‌కుమార్ వంటి మంచి నాయకుడు కావాలో.. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు లాంటి వారు కావాలో ఒక్కసారి ఆలోచించాలన్నారు. పేదల కోసం జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధిని స్థానికులకు వివరించి, ఎన్నికల్లో ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు, మడక అప్పలరాజు, పీత రమణ, శంకరరావు, అర్జున్, చిరంజీవి, నాగరాజు, పైడిరాజు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

- 61వ వార్డు మల్కాపురంలోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం చేశారు. కొణతాల సుధ మాట్లాడుతూ పశ్చిమలో ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపు తథ్యమని, ఆయన విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ భోగవల్లి నాగభూషణం, పార్టీ నాయకులు ఎం.అప్పారావు, వార్డు అధ్యక్షుడు జీవీఎస్ఎన్ రాజు(కేబుల్ వాసు), దాడి సత్యనారాయణ(డిపో), మంగ, బాలు, దాసరి రవి, బూస అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

91వ వార్డులో జోరుగా ప్రచారం

గోపాలపట్నం: పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అన్నారు. జీవీఎంసీ 91వ వార్డు బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు గొర్లె అప్పలస్వామి నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీకృష్ణ, గ్రామ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్



63వ వార్డుకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆనంద్

టీడీపీ, జనసేనలకు చెందిన కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించిన ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డుకు చెందిన టీడీపీ, జనసేన పార్టీల కార్యకర్తలు సుమారు 250 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీహరిపురం వద్ద జరిగిన కార్యక్రమంలో కోరాడవారి వీధి, రామ్‌నగర్, శ్రీహరిపురం ప్రాంతాలకు చెందిన యువకులు, మహిళలకు వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మైండ్ గేమ్ ప్రజలకు అర్థమవుతోందని, ఎన్నికల వరకు ఒక మాట, ఎన్నికలు ముగిశాక మరో మాట ఆయన నైజమని టీడీపీ నాయకులు, కార్యకర్తలు గుర్తిస్తున్నారని, అందుకే ఆ పార్టీని వీడి తమ పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనను నమ్ముకున్న వారి కోసం కాకుండా చంద్రబాబు కోసం పనిచేస్తున్నారన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేసిన నాయకులకు గుర్తింపు ఇవ్వలేని పవన్.. సామాన్య కార్యకర్తలను ఇంక ఏం పట్టించుకుంటారని ఎద్దేవా చేశారు. పార్టీని నమ్ముకున్న వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, పశ్చిమ ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. మహిళలకు ఆనంద్‌కుమార్‌కు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ పశ్చిమ ఎన్నికల పరిశీలకులు పీలా ఉమారాణి, పార్టీ వార్డు అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్‌రావు, జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు, మండల క్లస్టర్ అధ్యక్షులు అంగ రామ్‌ప్రసాద్, తోనంగి వెంకటరమణి, చుక్క వరలక్ష్మి, బర్రి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

63వ వార్డులో..

సింథియా: జీవీఎంసీ 63వ వార్డుకు చెందిన పలువురు టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి, వార్డు అధ్యక్షుడు సోమాధుల సురేష్, వార్డు యూత్ అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కొత్తనక్కవానిపాలెం పార్టీ కార్యాలయంలో వీరికి పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీయూసీ రీజినల్ ఇన్‌చార్జి కలిదిండి బద్రీనాథ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

జగనన్న కోసం స్వేచ్ఛగా పనిచేస్తాం

రాజీనామా చేసిన వలంటీర్ల స్పష్టీకరణ



రాజీనామాలు చేసిన అనంతరం బెహరా భాస్కరరావును కలిసిన వలంటీర్లు

గోపాలపట్నం: తామంతా సేవా దృక్పథంతో నిజాయతీగా పని చేశాం. అయినా మమ్మల్ని అవమానించేలా టీడీపీ, జనసేన నాయకులు మాట్లాడుతున్నారు.. అందుకే బాధతో వలంటీర్ పోస్టులకు రాజీనామా చేశాం. ఇక స్వేచ్ఛగా పేదల పక్షపాతి అయినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి తామంతా పని చేస్తామని జీవీఎంసీ 91వ వార్డు బాజి జంక్షన్ 472 సచివాలయం పరిధిలోని వలంటీర్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం వారంతా బెహరా భాస్కరరావును ఆయన ఇంటి వద్ద కలిశారు. తామంతా రాజీనామా లేఖలను శనివారం సచివాలయంలో అందజేశామని ఆయనకు తెలిపారు. మాపై అభాండాలు వేసిన వారిని ఓడించాలనే లక్ష్యంతో తామంతా రాజీనామాలు చేశామని.. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటామన్నారు. బెహరా భాస్కరరావు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ప్రజల్లో జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న మంచి పేరు చూసి ఓర్వలేక ఇలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. పశ్చిమ ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించుకునేందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని ఇంటింటా ప్రచారం చేయాలని కోరారు.

వైభవంగా నూకాంబిక ఘటాల ఊరేగింపు



అమ్మవారి ఘటాలను ఊరేగిస్తున్న ఆలయ ధర్మకర్త నాగేశ్వరరావు, ఇతర భక్తులు

సింథియా: కొత్త అమావాస్య జాతర మహోత్సవాల్లో భాగంగా జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలో వెలసిన నూకాంబిక అమ్మవారి ఘటాల ఊరేగింపును ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముందుగా నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఘటాలను శాస్త్రోక్తంగా అలంకరించి వార్డులోని పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూనూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవాలను ఈ నెల 9వ తేదీ వరకు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. సోమవారం కొత్త అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. అదే రోజు మధ్యాహ్నం భారీ అన్నసమారాధన, సాయంత్రం అనుపమ హోత్సవాన్ని మందుగుండు సామగ్రి, నేల డ్యాన్సులతో భారీ ఎత్తున నిర్వహిస్తామన్నారు.

గోపాలపట్నం: గోపాలపట్నం పరిసర ప్రాంతాల గ్రామ దేవత నూకాలమ్మ పండగ సందర్భంగా ఆదివారం సాయంత్రం తొలేళ్లను అట్టహాసంగా నిర్వహించారు. బాజీ జంక్షన్‌లో అమ్మవారి ప్రతిమలకు అలంకరణచేసి పూజలు చేశారు. అనంతరం మేళతాళాలు, విచిత్రవేషధారణలు, తప్పెటగుళ్లు, కోలాటాల నడుమ అమ్మవారి ఘటాల ఊరేగింపు నిర్వహించారు. అడుగడుగునా ఘటాల ఊరేగిస్తున్న భక్తులకు స్థానికులు పసుపు నీళ్లతో కడిగి పూజలు చేశారు.

నేడు ప్రధాన పండగ

గోపాలపట్నం ప్రధాన రహదారిలో వెలసిన నూకాలమ్మ అమ్మవారి ప్రధాన పండగ సోమవారం జరుగుతుందని ఆలయ చైర్మన్ మళ్ల సతీష్ తెలిపారు. భక్తులకు ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు. సాయంత్రం తీర్థ మహోత్సవం జరుగుతుందని తెలిపారు.



అమ్మవారి ఘటాలను ఊరేగిస్తున్న భక్తులు

వైఎస్సార్‌సీపీలోకి యువకులు



పార్టీలో చేరిన యువకులతో బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు నందమూరినగర్‌కు చెందిన 20 మంది యువకులు స్థానిక నాయకుడు కొండాపు సత్తిబాబు ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బెహరా భాస్కరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందించిన పథకాలను.. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించేందుకు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, నాయకులు దవళగోపాల్, కంపర సత్తిబాబు, అభిరామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.